శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జనంతో కిక్కిరిసిపోయిన కావలి ఎమ్మెల్యే కావ్య నివాసం



**కావలి, జూన్ 9 ప్రభాతవార్త** టిడిపి కావలి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన కావ్య కృ ష్ణారెడ్డి నివాసం ఆనాటి నుంచి ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించడంతో ప్రతి నిత్యం జనజాతరతో కిక్కిరిసిపోతుంది. ఆదివారం కూడా ముసునూరులోని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నివాసం నేతల తో,ప్రముఖు లతో, అధికారులతో, టిడిపి నేతలు, కార్య కర్తలు, కూటమి కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. పోటీలు పడుతూ ఎమ్మెల్యే కావ్యను దుశ్శాలువాలతో, పూలబొకెలతో ఘనంగా సత్కరిస్తున్నారు. కావలి నియోజకవర్గ చరిత్రలో ఇప్పటి వరకు కనీవినీ ఎరుగని రీతిలో ఎమ్మెల్యే కావ్య 30 వేల 948 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో ప్రజల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ముసునూరులోని కావ్య నివాసం ఉదయం నుంచి రాత్రి వరకు జనంతో రద్దీగా మారింది. ప్రతి ఒక్కరిని ఆయన ఆప్యాయతగా పలకరిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.

## కారు ఢీకొని వృద్ధురాలి మృతి

**నెల్లూరు క్రైం, జూన్ 9, ప్రభాతవార్త** ప్రమాదవశాత్తు కారు ఢీకొనడంతో నగరంలోని బివి నగర్ ప్రాంతంలో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికంగా ఉంటూ బిచ్చమెత్తుకుని జీవించే వృద్ధురాలు (57) ఆదివారం బీబీ నగర్ సర్కిల్ సమీపంలో ఉండగా కారు ఢీకొనడంతో మృతి చెందారు. ఈ సంఘటన పై నెల్లూరు సౌత్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపటట్టారు.

## ఘనంగా పుష్పయాగం



**కోవూరు, జూన్9ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి మందిర ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి అమ్మవారికి 108 తామర పుష్పాలు, 11 రకాల పుష్పాలతో పుష్పయాగ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఉభయకర్తల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు పరాం కుశం శ్రీనివాసచార్యులు, కృష్ణమాచార్యులు, భాను స్వామి, నాగరాజు స్వామి, జయప్రకాష్ స్వామి, నందకుమార్ స్వామితో పాటు ఈ కార్యక్రమం ఉభయ కర్తలు పసుపులేటి విజయ్‌కుమార్, శేషకుమారి దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నారాయణ విజయదుంధుబి



**నెల్లూరు, జూన్9 ప్రభాతవార్త-విద్య** ఆదివారం విడుదలైన జెఇఇ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు జాతీయస్థాయిలో 1నుండి 7 ర్యాంకులు సాధించి విజయదుంధుబి మోగించారు. ఈ సందర్భంగా హరనాథపురంలో నారాయణ కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తమ ఐఐటి అకాడమీ విద్యా ర్థులు ఓపెన్ క్యాటగిరీలో షేక్. సూరజ్134వ ర్యాంకు, వి.సుబ్రహ్మణ్యకల్యాణరామ్ గనేష్1138వ ర్యాంకు, పి.సాయి నితీష్1664వ ర్యాంకు, ఎ.శ్రీనికేష్1949 వ ర్యాంకు, బి.రితేష్‌రెడ్డి 2177 ర్యాంకు, ఎం.లావణ్య చంద్రిక 2554, ఓ.చక్రేష్2976, బి.శ్రీకాంత్3529, డి.రేపేష్3764, జె.చరితసాయి సుష్మ4050, ఎ.విరించి 4460, పి.విష్నేష్‌సిద్ధు4794, కె.మనోజ్‌కుమార్‌రెడ్డి 4847 సాధించటం జరిగిందన్నారు. ఓపెన్ క్యాటగిరీలో 150 లోపు 1, 2000వేల లోపు ర్యాంకులు 4, మూడువేలలోపు 7మంది, ఐదు వేల లోపు 13మంది, పది వేల లోపు 21వేల మంది, 20వేల లోపు 47మంది, 30వేల లోపు 54మంది విద్యార్థులు అర్హత సాధించటం జరిగిందని ఇది తమకెంతో గర్వకారణమన్నారు. అన్నీ క్యాటగిరీల్లో 5000 వేల లోపు 13మంది, 10వేల లోపు 105మంది విద్యార్థులు విజయం సాదించటం జరిగిందన్నారు. ఇంతటి ఘన విజయాలు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డీన్స్, కోర్ డీన్స్, డిజిఎంలు, ఎజిఎంలు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ ఫలితాల్లో సత్తా చాటిన ఓవెల్ విద్యార్ధులు



**నెల్లూరు, జూన్9 ప్రభాతవార్త-విద్య** ఆదివారం విడుదలైన జేఇఇ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని ఓవెల్‌జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో రా ్యంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓవెల్ విద్యాసంస ్థల చైర్మన్ రంగిశెట్టి వేణు మాట్లాడుతు తమ విద్యార్థులు కొండేటి అర్పితా సజిత్ 552, అమర్తలూరు వెంకట నిఖిత్‌బాబు 808, రాయవరపు రాకేష్1054, సమాధి వెంకట సంతోష్ కుమార్‌యాదవ్ 1414, పొన్నూరు గీతేశ్వర 2242, పుల్లా అఖిల్ 2880, బీమతాటి అనన్య 3875లు ఉత్తమ ప్రతిభ కనపరచటం జరిగిందన్నారు. పాన్ ఇండియా స్థాయి లెక్చరర్స్‌చే అత్యుత్తమ శిక్షణను అత్యాధునిక సాంకేతికను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, పటిష్టమైన పరీక్షా విధానంతో ఇంతటి విజయాలు సాధించటం జరిగిందన్నారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిఈఓ రంగిశెట్టి ప్రమీల, జిఎం.మహదేవ్, ఇడీ బాలు, ఎజిఎం గంగాధర్, ఐఐటి లెక్చరర్స్ టీమ్ సుధీర్, రాము, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## బీద, అజీజ్‌లకు సన్మానం



**నెల్లూరు, జూన్ 9, ప్రభాతవార్త - వైద్యం** తెలుగుదేశం పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధన కార్యదర్శి మాజీ శాసన మండల సభ్యుడు మాజీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్, అజీజ్‌లను నగరంలోని వారి వారి నివాసాలలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి బీసీ సెల్ గంజాం రాఘవేంద్ర నెల్లూరు పార్లమెంటు బిసి సెల్ కార్యదర్శి గంధం అంకయ్య కావలి నియోజకవర్గ బీసీ సెల్ వేటూరి శివకుమార్, తలమంచిరాంబాబు, ఎం. కృష్ణయ్య, కుందుర్తి పోతురాజు, నరసింహలు ఆదివారం ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి పెంచలస్వామి ప్రసాదాలు



**పెంచలకోన(రాపూరు), జూన్9ప్రభాతవార్త** ఆత్మకూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన తాజా వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డినిఆదివారం పెంచలకోన దేవస్థానం ఉప కమీషనర్ విజయ సాగర్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు రామయ్యస్వామిలు, ఆలయ మాజీ పాలక మండలి సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్‌తో కలసి కలుసుకున్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను, స్వామి వారి కందువాను ఆందజేశారు. ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ తదితరులున్నారు.

## బస్సు ఢీకొని వ్యక్తి మృతి

నెల్లూరు క్రైం, జూన్ 9, ప్రభాతవార్త ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి నెల్లూరులో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు నగరంలోని సంజీవ్ గాంధీ నగర్ చెందిన గోపాల్ రామ్ (47) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి స్థానిక అయ్యప్ప గుడి సర్కిల్ వద్ద రాంగ్ రూట్‌లో మోటార్ సైకిల్ పై రోడ్డు దాటుతుండగా అయ్యప్ప గుడి నుండి ఆర్టీసీ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతని వెనక కూర్చున్న దుర్గా మహేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఈ సంఘటన పై నెల్లూరు సౌత్ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మాలకొండ ఆలయ నిర్వహణపై సర్వత్రా చర్చనీయాంశం



**వలేటివారిపాలెం జూన్ 9, ప్రభాతవార్త** ఇటీవల ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో మాలకొండ దేవాలయ నిర్వహణ చర్చనీయాంశంగా మారింది. దేవాదాయశాఖ పరిధిలో గల మాలకొండ నందలి శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహస్వామి డిప్యూటీ కమీషనర్ స్థాయి గల ఆలయం. సుమారు రూ.40 కోట్లదాకా నిధులు ఉన్నాయి. ఇటీవల కాలంలో ఏడాదికి వివిద పద్దుల కింద రూ.10కోట్లకి పైగా ఆదాయం వస్తుంది. తెలుగురాష్ట్రాల నుంచి ప్రతిశనివారం సరాసరిన 7వేలకి పైగా భక్తులు మాలకొండకు రాకపోకలు చేస్తుంటారు. తద్వారా ప్రతి వారం రూ.8 నుంచి 14లక్షలు, ప్రత్యేక సందర్భాలలో అయితే రూ.20లక్షలదాకా ఆదాయం వస్తుంది. ఇదికాకుండా ప్రతి మూడునెలలకొకసారి హుండీల ద్వారా రూ.70నుంచి 80లక్షలుకి పైగా ఆదాయం వస్తుంది. ఈ లెక్కన వివిధ పద్దుల కింద ఏడాదికి సుమారు రూ.15కోట్లకిపైగా ఆదాయం వస్తుంది. దీంతో ఈ ఆలయాన్ని డిప్యూటీ కమీషనర్ స్థాయిహోదా కల్పిస్తూ దేవాదాయశాఖ ప్రకటించింది. డిప్యూటీ కమీషనర్‌గా కె.బి.శ్రీనివాసరావును నియమించింది.

**చర్చనీయంగా మారిన ఆలయనిర్వహణ:** ఎన్నికలు జరిగిపుడల్లా మాలకొండలో ఉద్యోగుల విషయం చర్చకు రావడం ఆనవాయితీ. ఎమ్మెల్యేల పైరవీలతో పలువురు దినసరి ఉద్యోగులుగా చేరుతుంటారు. వీరికి నామమాత్రం కూలీ ఇస్తుంటారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు విజయం సాధించడంతో మాలకొండ ఆలయ నిర్వహణ చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల తదుపరి మాలకొండ ఆలయంపై గెలిచిన ఎమ్మెల్యే ఆదిపత్యం కొనసాగడం ఆనవాయితీ. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి మహీధర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఎంపికవడంతో మాలకొండ నిర్వహణలో పెనుమార్పులు చేపట్టారు. అభివృద్ధిపనులతోపాటు భక్తులదర్శన క్యూ, కళ్యాణ మండపం, తలనీలాల మండపం నిర్వహణలోనూ అన్నదానకార్యక్రమంలోనూ మార్పుచే ర్పులు చేశారు. మంచినీరు, మరుగుదొడ్లు, గదులు, విద్యుత్ తదితర వసతులు పెంచారు. భక్తుల విశ్రాంతికోసం గాల్విన్‌షెడ్లు ఏర్పాటుచే శారు. అప్పటి వరకు బఫే పద్దతిలో జరగుతున్నఅన్నదాన కార్యక్రమాన్ని శుచిశుభ్రత నాణ్యతా ప్రమాణాలతో కూడిన మంచి టేబుల్ భోజనంతోపాటు ఉదయం టిఫన్ ఏర్పాటుచేశారు. దీంతో వారానికి సుమారు 7వేలమందికి పైగా భక్తులు పాల్గొంటు న్నారు. ఉద్యోగుల్లో క్రమశిక్షణ, బాద్యతాయుత పెంచారు.

**మార్పుచేర్పులపై చర్చ:** మాలకొండ దేవాలయం గత కొంతకాలంగా రాజకీయనాయకుల ఆసరాకు వేదికైంది. ఇందులోబాగంగానే ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై ఆశావహులు పైరవీలు చేయనున్నారు. ఐదేళ్లుగా ట్రస్టుబోర్డు ఏర్పాటులేదు. చైర్మన్ పదవి అప్పటి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి తలనొప్పి తెచ్చింది. ఈ వ్యవహారం అప్పటి ముఖ్యమంత్రి జగన్‌దాకా వెళ్లింది. సామాజిక ఇంజనీరింగ్ కష్టసాధ్యం కావడంతో ఈ అంశాన్ని పక్కన పెట్టారు. దీంతో ఆశావహులు అప్పటి ఎమ్మెల్యేకి దూరమయ్యారు. తాజాగా చైర్మన్‌తోపాటు మెంబర్లుకోసం పలువురు ఎదరుచూస్తున్నారు. ఈ మేరకు తనదైన శైలిలో ప్రయత్నాలు సాగించారు. అదేవిధంగా దినసరి కూలీల్లో మార్పుచేర్పులుపై సర్వత్రాచర్చ జరుగుతుంది. ఇప్పటికే మాలకొండకు చెందిన పలువురు తమకుదినసరి ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూర్తి సమాచారం కోరినట్లు సమాచారం.

**ఆలయంలో 100మంది ఉద్యోగులు:** ఈ ఆలయంలో కార్యాలయసిబ్బంది, పూజారులుతో కలిసి 10మంది పర్మినెంటు ఉద్యోగులు ఉన్నారు. వీరుకకాక వివిద కేడర్లలో 25మందిదాకా ఔట్‌సోర్సింగు సిబ్బంది, సుమారు 70మంది దాకా దినసరికూలీలు వెరసి 100మందికి పైగా ఉద్యోగులు విధుల్లో ఉన్నారు. ఇందులో దినసరికూలీలకు ఒక్కొక్కరికి నెలకు రూ.3000 నుంచి రూ.3500 ల మాత్రమే జీతంగా ఇస్తున్నారు. వీరంతా ఏళ్ల తరబడి స్వామివారికి సేవచేస్తున్నారు. భవిష్యత్‌లో తమ ఉద్యోగాలు పర్మినెంటు కాకపోతాయన్న ఆశతో ఎదురు చూస్తూ ఉన్నారు. ఎమ్మెల్యేలు మారినపుడల్లా వీరికి అరకొరగా జీతాలు పెంచుతారు. ఇందులోబాగంగా ఇటీవల తాజా మాజీ ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అధికారి కె.బి.శ్రీనివాసరావు తలా ఒక రూ.500 జీతం పెంచారు.

**దినసరి కూలీల విజ్ఞప్తి:** నూతన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు పలువురు కూలీలు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తరతరాలుగా తాము మాలకొండస్వామివారిని నమ్ముకొని సేవలు చేస్తున్న తమకు జీతాలు పెంచాలని కోరుతున్నారు. తమకు ఒక్కొక్కరికి నెలకు కేవలం రూ.3500ల చెల్లిస్తు న ్నట్లు చెప్తున్నారు. ఈ లెక్కన అదికశాతం గల తమ కు నెలకి రూ.2లక్షలే జీతాలు కింద ఖ ర్చు వ ు త ు ం ద ని వివరిస్తున్నారు. తమరు పెద్ద మ న న్సు చే సు కొని తమకున్యాయం చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



**సేవకులు గైరుహాజరు:** అన్నదాన నిర్వహణలో గత కొంతకాలంగా పాల్గొం టున్న పలువురు సేవకు లు స్వచ్చందంగా శని వారం విధులకు గైరు హాజరయ్యారు. దీంతో అన్నదాన కార్యక్రమం నిర్వహణలో జాప్యం నెలకొంది. భక్తులు కొంత అసౌకర్యానికి గురయ్యారు. ప్రతిశనివారం వేల మందికి త్వరితగతిన అన్నదాన నిర్వహణ ఆలయ సిబ్బందికి కష్టసాధ్యమైంది. ఇందుకోసం ఆలయ అధికారులు సేవాబావం కలిగిన భక్తులు ఉచితంగా సేవలు అందించెందుకు ఆలయ డీసీ కె.బి శ్రీనివాసరావు అవకాశం కల్పించారు. దీంతో సుమారు 40మంది దాకా ఇందులో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. అయితే ఇందులో వైసీపీ పార్టీకి చెందిన వారే అధికశాతం పాల్గొన్నారన్నఅపవాదు చోటుచేసుకుంది. అయినా వీరి సేవలతో అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా సాగింది. తాజాగా ప్రభుత్వం మారడంతో వీరు స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకున్నారు.

**అధికారి వివరణ:** అన్నదాన కార్య క్రమాన్ని నిర్విఘ్నం గా యధా తదంగా కొనసాగుతుందని ఆలయ డీసీ కె.బి .శ్రీనివాసరావు తెలి పారు. సేవకుల గైరు హాజరు విషయం గు రించి ఆయన మాట్లా డుతూ స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రావు సూ చన మేరకు ప్రత్యామ్నయాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తులకు ఎటువ ంటి అసౌకర్యం కల్గించమని తెలిపారు.

## నేతలకు ప్రత్యేక అభినందనలు తెలిపిన నారాయణ



**నెల్లూరు, జూన్ 9, ప్రభాతవార్త - వైద్యం** సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేసిన కొన్ని డివిజన్ల నేతలకు నెల్లూరు నగర ఎమ్మె ల్యే డాక్టర్ పొంగూరు నారాయణ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు. ఎన్నికల్లో నగర నియోజకర్గం పరిధిలో నిర్ధారించిన టార్గెట్ మేరకు ఫలితాలను సాధించిన డివిజన్ల నేతల ఇళ్లకు ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా వెళ్లి పలకరిం చారు. వారికి పూలబొక్కే అందజేసి కృతజ్ఞతలు తెలి యజేశారు. తానెప్పుడుగా అండగా ఉంటానని నారా యణ హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఆయా డివిజన్‌లో నుంచి అత్యధిక మెజారిటీ ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పారు. సిటీ ఎమ్మె ల్యే డాక్టర్ పొంగూరు నారాయణ మాటాడుతూ తన విజయానికి అహర్నిశలు పనిచేసి అత్యధిక మెజారిటీ వచ్చేలా క్షేత్రస్థాయి నుంచి పని చేసిన నాయకులను అన్నీ విధాలా ఆదుకునేందుకు తామెప్పుడు ముం దుంటామని తెలియజేశారు. అందుకు సంక్షేమనిధి ద్వారా చేయూతనందిస్తున్నట్లు చెప్పారు. నాయకులకు ఏ అవసరం వచ్చినా స్వయంగా తనను సంప్ర దించవచ్చని నారాయణ భరోసా ఇచ్చారు. సమా జమే దేవాలయం, ప్రజలే దేవుళ్ల అనే సిద్ధాంతంతో ఆవిర్భవించిన తెలుగుదేశంపార్టీలోఅగ్రనాయ కులతో పాటు సామాన్యకార్యకర్తలకు, ప్రజలకు సమప్రా ధాన్యతన ఉంటుందన్నారు. తన గెలుపులో నేతలు, కార్యకర్తల శ్రమఎంతో ఉందని వారిని ప్రశంసించారు

# నడ్డిరోడ్డుపై భారీ గుంత,పట్టించుకోని అధికారులు



### -ప్రమాదల బారిన పడుతున్న వాహన చోదకులు

**నెల్లూరు, జూన్9 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కరెంటు ఆఫీస్ సెంటర్ రాజశేఖర్‌రెడ్డి బొమ్మ సమీపంలోని హెచ్‌పి పెట్రోల్‌బంకు ఎదురుగా నడ్డి రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. గత కొద్ది రోజులుగా ఈ గుంత ఇలానే అధికారులు మాత్రం ఇప్పటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. కాగా గత రెండు రోజులుగా నగరంలో కురిసి వర్షానికి సర్ధార్ వల్లభాష్ పటేల్ విగ్రహం సెంటర్, హెచ్‌పి పెట్రోల్‌బంక్ ప్రాంతం, పాత పొల్యూషన్ బోర్డు కార్యాలయాల ముందు మోకాలి లోతు నీరు నిలబడుతుందని, అలాగే ఆనీరు సైడు కాలువల్లోకి పోయ్యేందుకు వీలు లేకపోవటంతో అక్కడే నడిరోడ్డుపై ఉన్న భారీ గుంతలోకి పోతుంది. దీంతో అరోడ్డుపై ప్రయాణిస్తున్న వాహన చోదకులు ఆ గుంటలోపడి తరచూ గాయాల పాలు అవటం జరుగుతుందని సా ్ధనికులు తెలిపారు. ఇప్పటికే అనేక సార్లు కార్పోరేషన్, ఆర్అండ్‌బి అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం నూతన ప్రభుత్వం కొలువుదీరనున్న తరుణంలోనైనా అధికారులు తక్షణం స్పందించి ఆయా ప్రాంతంలో వర్షపు నీరు నిలువకుండా చేయ్యాలని, రోడ్డు మద్యలో ఉన్న భారీ గుంతలకు మరమ్మత్తులు చేయించి వాహన దారులను ప్రమాదల బారిన పడకుండా కాపాడాలని వారు కోరుకుంటున్నారు.

## సిద్ధిలేశ్వర కోన నీటిగుండంలో యువకుడి గల్లంతు

### ..గాలిస్తున్న పోలీసులు

రాపూరు, జూన్ప్రభాతవార్త ఆదివారం స్నేహితులతో కలసి సరధాగా గడుపుదామని రాపూరులోని వెలుగోండలలోకి వచ్చిన యువకుడురాపూరు..చిట్వేలి ఘాట్ రోడ్డులోని వెలుగోండలలో వున్న శ్రీ సిద్దిలేశ్వర స్వామి ఆలయం వద్ద వున్నజలాశయంలో ఈతకు వెళ్లి నెల్లూరు మూడవ మైలుకు చెందిన మహీంద్రా(18) అనే యువకుడు గల్లంతైనాడు. ఇందుకు సంబందించిన వివరాలు ఇల్లా వున్నాయి. నెల్లూరు మూడవ మైలుకు చెందిన మహీంద్రా ఈ ఏడాది నెల్లూరు నారాయణా కళాశాలలో ఇంటర్‌మీడియట్ పూర్తి చేశాడు. ఆదివారం కావడంతో తన కు స్నేహితులైనమరో 4గురుతో కలసి సరదాగా గడిపేందుకు రాపూరు..చిట్వేలి ఘాట్ రోడ్డులోని సిద్దిలేశ్వర స్వామి వారిఆలయం వద్దకు వచ్చి అక్కడ వున్న నీటి గుండంలో సరదాగా ఈత కోట్టేందుకు దిగి ప్రమాదవశాత్తూ అందులోమునిగి పోయాడు. కళ్ళ ముందే స్నేహితుడు మునిగిపోవడం చూసిన స్నేహితులు అరవడంతో అక్కడే వున్న మరి కోందరు అతనిని కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే మహీంద్రా మునిగి పోయాడు. దీంతోఅతని స్నేహితులు రాపూరుకు చేరుకోని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎ స్ఐ మాల్యాద్రీ తన సిబ్బందితో హు టాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే అప్పటికే చికటి పడి పోవ డంతో జలాశయంలో గాలింపు చర్యలకు అంతరాయం ఏర్పడింది. సోమవారం ఉద యాన్నే గాలిం పు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## బీజేపి శ్రేణుల సంబరాలు

**నెల్లూరు, జూన్ 9, ప్రభాతవార్త - వైద్యం :** ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరుణంలో ఆదివారం నగరంలోని శివాజీ సెంటర్‌లో బిజేపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర మోర్చా సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, రాష్ట్ర నమామి గంగి ప్రముఖ మిడతల రమేష్‌ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఈ సంబరాలు జరిగాయి. ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తుగా బాణసంచాలను కాల్చారు. తదుపరి మిఠాయిలు పంచుకొని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం మరో మారు అభివృద్ధి పథంలో నడుస్తోందని ఈ సందర్భంగా వారు అన్నారు.

## సంబరాలలో జనసైనికులు



**వరికుంటపాడు, జూన్ 9, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో అపూర్వ విజయం సాధించడం, తమ అధినేత పవన్ కళ్యాణ్ అఖండ మెజారిటి గెలుపు సాధించడం, ఉదయగిరి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి అయిన కాకర్ల సురేష్ విజాయాన్ని అందుకోవడంతో వరికుంటపాడు మండల జనసేన పార్టీ నేతలు సంబరాలలో మునిగి తెలుతున్నారు. ఆదివారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సెంటర్ లో జనసేన నేతలు మేడిద వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్లా ,తుంగ వెంకటసాయి, సుత్తినేని రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలలో మండల జనసేన అధ్యక్షులు పఠాన్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు. డిజె పాటలతో, టపాసులు మోతల నడుమ తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఫ్లెక్సి కి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పఠాన్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన పార్టీ 21కి 21 ఎమ్మెల్యే సీట్లు గెలవడం చాలా ఆనందదాయకం అని అన్నారు. అలాగే ఉదయగిరి లో ఎమ్మెల్యే గా ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపి గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు అద్భుత విజయం అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పిఠాపురంలో తమ అధినేత పవన్ కళ్యాణ్ భారీ మెజారిటి తో గెలుపొందడం జనసేన సైనికుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని కొనియాడారు. ఈ కార్యక్రమములో మండల జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.

## రామోజరావుకు పలువురి సంతాపం



**వలేటివారిపాలెం జూన్ 9, ప్రభాతవార్త :** అక్షరదిగ్గజం ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు చిరస్మరణీయుడని మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం అన్నారు. ఆదివారం వలేటివారిపాలెంలో పలువురు తెదేపా నేతలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన గొప్పతనాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా లాయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి జర్నలిజం నేర్పిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు. సీనియర్ జర్నలిస్టురమణయ్య మాట్లాడుతూ పత్రికారంగంలో తనకెవరూ సాటిలేరని నిరూపించినగొప్పదీశాలి రామోజీరావు అన్నారు. అనేక మంది జర్నలిస్టులను తయారుచేసి ఈనాడుకు ఒక ప్రత్యేకతను చాటిన అపరచాణిక్యుడన్నారు. ప్రజాశ్రేయస్సు నిమిత్తం ప్రభుత్వాలతోపాటు పలు వ్యవస్థలను, సంస్థలను గాడిలోపెట్టిన మహనీయుడని వ్యాఖ్యానించారు.

## ఎన్‌డిఏతో రాష్ట్ర భవిత బహుబాగు



**జలదంకి, జూన్9, ప్రభాతవార్త:** ఎన్‌డిఎ ఏలుబడిలో రాష్ట్రానికి బంగారు భవిషత్ ఉండబోతుందని జలదంకి మండల కూటమి నేతలు పేర్కొన్నారు. ప్రధాని మోది ప్రమాణస్వీకారోత్సవ సందర్భంగ స్థానిక కార్యాలయంలో సంబరాలు జరిగాయి. ఈసందర్భంగ బాణాసంచాపేలుళ్ళుప్రధానిమోది, సి.ఎం చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్‌కళ్యాణ్ జిందాబాద్ వంటి నినాదాలతో కార్యకర్తలు ఆప్రాంతాన్ని మారుమ్రోగించారుఅనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. బిజెపి మండల కన్వీనర్ కంచర్ల శరత్ ఆద్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగ బిజెపినేతలు మారెళ్ళ బ్రహ్మారెడ్డి, హనుమారెడ్డి, తిరుపతిరెడ్డి, రాకేష్‌రెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి, సీనియర్‌నేత వంటేరుజయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, కూరపాటి మాలకొండారెడ్డి, జనసేన ఉదయగిరి నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య తదితరులుమాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి కలసికట్టుగ శ్రమించి ఫలితాలు రాబట్టడంలో విజయవంతం ఆయ్యారు, రాబోయే కాలంలో అందరంఏకతాటిపై మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషిచేద్దామని పిలుపునాచ్చారు. ఇక మనకు అంతా మంచికాలమే దానిని సద్వినియోగం చేసుకుంటు ముందుకుపోదామని అన్నారు. ఈకార్యక్రమంలో పలు గ్రామాలనుంచి కార్యకర్తలు నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డి గెలుపు ఒక అద్భుతం



**విడవలూరు, జూన్ 9, ప్రభాతవార్త:** తెలుగురాష్ట్రాంలో ఎన్నడులేని విధంగా నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అత్యంతా మెజార్టీతో గెలవడం చరిత్రలో నిలిచిపోయింది. మత్స్యకార నాయకుడు శ్రీహరి గోపి స్థానిక పోతున్న దేవస్థానంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో 164 అసెంబ్లీ సీట్లు రావడం ఎంతో సంతోషకరమైన విషయం అని ఆయన తెలియజేశారు. కోవూరు ఉమ్మడి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలపుతో వైకాపా ఫ్యాన్ రెక్కలు విరిగిపోయినయని ఆయన తెలియజేశారు. రాష్ట్రానికి మంచి రోజులు రావాలని ప్రజలు ఈ అవినీతి పరిపాలన మారాలని ఆలోచనతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వైకాపా పార్టీకి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కటారి సుబ్రహ్మణ్యం ఆలయ అర్చకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం

## పొదలకూరులో సంబరాలు



**పొదలకూరు, జూన్ 9, ప్రభాతవార్త :** భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్టణంలోని కాకాణి రమణారెడ్డి నగర్‌లో మండల బిజేపి నాయకులు ఆదివారం బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజేపి సీనియర్ నాయకులు చింత గింజల సుబ్రమణ్యం, రాచపూటి ధనుంజయరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మోడీ పేదలందరికీ ఇల్లు సమకూరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలు, తెలుగుదేశం , జనసేన, భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఎన్డీయే కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు మనందరికీ చాలా ఉజ్వలంగా కనిపిస్తోందని, నరేంద్ర మోదీ, చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే ఐదేళ్లలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తరపున శక్తివంచన లేకుండా కూటమి నాయకులు పనిచేస్తారన్నారు. ఏపీని అభివృద్ధి పథంలో నిలిపి, దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు జనార్ధన్ రెడ్డి, ప్రశాంత్, రావూరు బాబు, ఐతా రవి, రోహిత్, రాంబాబు, బ్రహ్మయ్య, శ్రీను రెడ్డి, ఎం. పెంచలస్వామి, లక్ష్మణ్, రాఘవ, పుల్లారెడ్డి పాల్గొన్నారు.







# నగరంలో అర్ధరాత్రి భారీ వర్షం

## కరెంటు కోతలతో అల్లాడిన ప్రజలు

**నెల్లూరు, జూన్ 9 ప్రభాతవార్త-విద్య :** భానుని ప్రకోపంతో అల్లాడి పోయిన ప్రజలు శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి సేద తీతారు. శనివారం సాయంత్రం నుండి నగరంలో వాతావరనం ఒక ్కరసారిగా మారిపోయింది. రుతుపవనాల రాకతో ఆకాశం మేఘావృతమైంది. చిరు జల్లులుగా ప్రారంభమైన వాన రాత్రి 10 గంటల ప్రాంతంలో భారీ ఈదురు గాలులతో బారీ వర్షంగా మారింది. దీంతో ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్‌శాఖ అధికారులు కరెంటు కట్‌చేశారు. సుమారు నగరంలోని వేదాయపాలెం, గాంధీనర్, అయ్యప్పగుడి, మాగుంట లేఅవుట్, హరనాధపురం, గాంధీబొమ్మ సెంటర్, తదితర ప్రాంతాల్లో తెల్లవారుజామున 3 గంటల వరకు కరెంటు సప్లై ఆగిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చింది. గతంలొ ఇంతకంటే అధిక తుఫానులు వచ్చినప్పుడు, కూడా అధికారులు కేవలం 24 గంటల్లోనే విద్యుత్‌ను పునరుద్ధరించటం జరిగిందని, కాగీ ప్రస్తుతం కేవలం ఒక ్క రోజు వానకే 5 గంటలకు పైగా విద్యుత్‌ను కట్ చేయటం విచారకరమని నగర వాసులు కోరుకుంటున్నారు.





ఫోటోలు : నంద మాల్యాద్రి

## నరేంద్రమోడి ప్రమాణస్వీకారంతో సంబరాలు



**కలువాయి మే 9 ప్రభాతవార్త :** భారత ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ మూడో సారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం మండలంలోని దాచూరు గ్రామంలో భారతీయ జనతా యువమోర్చ తిరుపతి జిల్లా కార్యదర్శి కారుమంచి నరేష్ ఆద్వర్యంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఎన్డిఏ మిత్రపక్షాలు అయిన టిడిపి,జనసేన నాయకులకు కార్యకర్తలకు బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల ప్రధానకార్యదర్శి పీర్ల సోమయ్యయాదవ్,దాచూరు ఉపసర్పంచ్ ఉండేల శ్రీనివాసులురెడ్డి,నర్ల దొరబాబు,రాంమోహన్,పెంచలస్వామి,జితేంద్ర, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ ప్రధానమంత్రి నరేంద్రమోడి



**బుచ్చి జూన్ 9 ప్రభాతవార్త :** భారతదేశప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తు హ్యాట్రిక్ సాదించిన నాయకుడు నరేంద్రమోడి అని టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య ప్రశంసించారు .నరేంద్రమోడి మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్బంగా బిజెపి,టిడిపి,జనసేన ఉమ్మడిగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఆయన మాట్లాడుతు నరేంద్రమోడి ప్రధానిగా,రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్ సారద్యంలో దేశం,రాష్ట్రం అనూహ్యరీతిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం బిజెపి నాయకులు చేవూరు వినయ్‌నారాయణ,కాసా శ్రీనివాసులు మాట్లాడుతు ప్రపంచదేశాలు గర్వించదగ్గ నేత ప్రధానమంత్రి నరేంద్రమోడి అని వారు కొనియాడారు. నరేంద్రమోడి సారద్యంలో భారతదేశం ప్రపంచం గర్వించదగ్గ దేశం అయిందని వారు ప్రశంసించారు.కరోనా సమయంలో ప్రపంచం విలవిలలాడిపోతున్న సమయంలో వ్యాక్సిన్ అందించి విశ్వగురువు అయ్యారని వారు కొనియాడారు.శత్రుదేశాలు భారత్‌వైపు కన్నెత్తైనా చూసేందుకు బయపడే విధంగా మన సైన్యాన్ని తయారు చేశారని, యుద్ద విమానాలు తయారు చేసి ప్రపంచ దేశాలకు అమ్మే స్దాయికి భారతదేశాన్ని అభివృద్ధి చేసిన గొప్పనాయకుడు నరేంద్రమోడి అని వారు కొనియాడారు. జనసేన మండల అద్యక్షులు మాదవ్ మాట్లాడుతు టిడిపి, బిజెపి,జనసేన మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి చరిత్ర సృష్టించాయని అన్నారు. రానున్న రోజులలో ఆంధ్రరాష్ట్రం అభివృద్దిలో అగ్రగామిగా అవుతుందని దీమా వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో డాక్టర్ జి.వి కృష్ణారెడ్డి ,బిజెపి టౌన్ అధ్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు,బిజెపి నాయకులు గండి రఘురామయ్య,బిజెపి మహిళా నాయకురాలు మల్లు కామేశ్వరమ్మ, సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య, మాచవరం శ్రీనివాసులు,ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ నేలనూతల శ్రీదర్ , తెలుగుదేశం నాయకులు తాళ్ల నరసింహ స్వామి, వల్లూరు శ్రీనివాసులు,దశరద్,జనసేన నాయకులు కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డిఏ కూటమి గెలుపుపై కలువాయిలో సంబరాలు



**కలువాయి మే 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలువాయిలో ఆదివారం ఎన్డిఏ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహి ంచిన సంబరాలు అంబరాన్ని అంటాయి. స్దానిక శ్రీషిర్డిసాయిబాబా మందిరం నుండి హరిజన వాద,అరుందతీయవాద ప్రాంతాల మీదుగా నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో టిడిపి నాయకులు పెంచలకోన ట్రస్టు బోర్డు మాజీ మెంబర్ చల్లా రఘురామిరెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి గడ్డం కిషోర్‌రెడ్డి,మాజీ మండల పార్టీ అద్యక్షులు చల్లా శ్రీనివాసులురెడ్డి,బిజెపి ,జనసేన నాయకులు దండు పెంచలయ్య,పెరం కొండ మనోహార్ నాయకులు చల్లా శివారెడ్డి,నూటేటి నరసింహులు, పిడుగు శ్రీనివాసులురెడ్డి, ఎస్‌సిసెల్ మండల కన్వీనర్ సూరి పోగు నరసింహులు,విజయోత్సవ రథం నుండి అభివాదం చేస్తు కార్యక్రమంలో పాల్గొన్నారు.బస్టాండ్ కూడలికి చేరుకొని అనంతరం కలువాయి గ్రామ దేవత కలువాయమ్మకు పూజలు నిర్వహించారు.అరుందతీ,హరిజనవాడ యువకుల ఆద్వర్యంలో నిర్వహించిన ఈ విజయోత్సవ ర్యాలీని వర్షం సైతం లెక్క చేయకుండా యువకులు పాల్గొన్నారు.

## కోవూరుపల్లిలో ఘనంగా కనకదుర్గమ్మ తల్లి పొంగళ్లు



**బిట్రగుంట, జూన్ 9 ప్రభాతవార్త :** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామ పొలిమేర్లలో ఆదివారం గ్రామదేవత అయిన కనకదుర్గమ్మ తల్లికి వైభవంగా పొంగళ్లు నిర్వహించారు. గ్రామాన్ని సుభిక్షంగా కాపాడాలని, పంటలు సమృద్ధిగా పండాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని గ్రామస్తులు పొంగళ్లు పెట్టి తమ మొక్కు బడులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా రేవూరు ప్రకాష్‌రావు దంపతులు వ్యవహరించగా గ్రామపెద్దల సమక్షంలో వీటిని నిర్వహించారు. ఈ సందర్బంగా మేళతాళాలతో, బాణాసంచాలతో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించి అనంతరం పొలిమేర్లలో ప్రత్యేక పూజలు అనంతరం నిమజ్జనం చేశారు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకునే పార్టీ జనసేన



**సంగం జూన్ 9 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జి నలిశెట్టి శ్రీదర్ చేతుల మీదుగా జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గ ఉపాధ్యక్షులు, ఆత్మకూరు నియోజకవర్గం చిరంజీవి యువత అద్యక్షులు దాడి భానుకిరణ్ ఆద్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఐటీ కో ఆర్డినేటర్ పులిపాటి అనిల్‌కుమార్,చదలవాడ హరీష్‌కుమార్ (ఎన్ఆర్ఐ) చేతులుమీదుగా కళ్యాణ్ చక్రవర్తి,సంగం మండలం జనసేన పార్టీ నాయకులు షేక్ నాయబ్‌బాషా సహకారంతో సంగం మండలం దువ్వూరు ,అన్నారెడ్డిపాళెం గ్రామాలలో నిరుపేద కుటుంబాలు అయినటువంటి గంటా ద్వారక,కోటపూరి చెంచయ్య, కోటపూరి బుజ్జమ్మ,మావిళ్ళ సుబ్బారావు, రాజేశ్వరమ్మ,పంది సీనమ్మ, నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అంద జేశారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ సంగం మండలం ఉపాధ్యాక్షులు చల్లా రవిచంద్ర, జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గ ఉపాధ్యాక్షులు మరియు ఆత్మకూరు నియోజకర్గం చిరంజీవి యువత అద్యక్షులు దాడి బానుకిరణ్ ఈ సరుకులను అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు జనసేన,తెలుగుదేశం,బిజెపి ఉమ్మడి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సంగం మండలం జనసేన పార్టీ ఉపాధ్యాక్షులు చల్లా రవిచంద్ర, జనసేన పార్టీ సంగం మండలనాయకులు ఘంటసాల తిరుమలేష్, జనసేన సంగం మండలం నాయకులు హజరత్, జనసేన సంగం మండల నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు, అన్నారెడ్డిపాళెం జనసేన నాయకులు మావిళ్ల రామూర్తి,మావిళ్ళ చంద్ర, పడగాల సుబ్బారావు,నాగిశెట్టి శ్రీనివాసులు, గాంధీజనసంఘం నాయకులు బాను చంద్ర, వెంకటేష్, ఉడహౌస్‌పేట జనసేన నాయకులు కిషోర్, అవినాష్, ఆత్మకూరు జనసేననాయకులు ప్రసాద్,సురేంద్ర,వంశీ,చంద్ర, పవన్,దువ్వూరు జనసేన పార్టీ ముస్లీమ్ మైనార్టీనాయకులు రహీం,తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రహదారి ఇంతేనా ?



**కోవూరు, జూన్9ప్రభాతవార్త :** నిత్యం ఈ రహదారి గుండా వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు వెళ్తూనే ఉన్నాయి. ఆ ప్రాంతంలో ఉన్న ఇంటి యజమాని తన ఇంట్లో డ్రైనేజీ వాటర్ అంతా రోడ్డుపైకి దర్జాగా వదిలివేసినా ఇటు ఆర్‌అండ్‌బీ, అటు పంచాయతీ అధికారులు నిమ్మకున్నారే తప్ప ఆ ఇంటి యజమానిపై తగు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఫలితంగా ఈ రహదారి పూర్తిగా గుంటలమయమై డ్రైనేజీ వాటర్ అంతా వాహనదారులపై పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కాదు.. ఇనమడుగు గ్రామ పంచాయతీలోని సత్యానంద ఆశ్రమం పక్కనే ఉన్న రహదారిలో నెలకొంది. ఇప్పటికే ఈ అంశంపై ఈ ప్రాంత వాసులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వారు నిమ్మకున్నారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని లేగుంటపాడు, ఇనమడుగు గ్రామస్తులు కోరుతున్నారు.

## వైభవంగా నాగవరప్పమ్మ ఆలయ వార్షికోత్సవం



**బిట్రగుంట, జూన్ 9 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో వేంచేసి వున్న శ్రీ నాగవరప్పమ్మ దేవస్థాన 18వ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్బంగా నాగవరప్పమ్మకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ,పూజల అనంతరం గ్రామస్తులతో కలిసి మృత్యుంజయ హోమాన్ని నిర్వహించారు. ఈ హోమంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. హోమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆనం గెలుపుపట్ల ప్రత్యేక పూజలు



**చేజర్ల మే 9 ప్రభాతవార్త :** మాజీమంత్రి ఆత్మకూరు నియోజకర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున విజయం సాదించడంతో చేజర్ల మండలం కొలపనాయుడుపల్లి గ్రామంలో అచ్చాల నారాయణరెడ్డి ,అచ్చాల సుబ్బారెడ్డి,అద్వర్యంలో గ్రామదేవత, దేశ మ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ సందర్బంగా అమ్మవారికి చీర పసుపు కుంకుమ పెట్టి ప్రత్యేక పొంగళ్ళు పొంగించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆనం రామనారాయణరెడ్డి మంత్రి కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులకు విందు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు మాజీ ఎంపిపిలు రావి పెంచలరెడ్డి,అన్నలూరు శ్రీనివాసులునాయుడు,సొసైటీ అద్యక్షులు బోదళ్ల వీరరాఘవరెడ్డి,అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దగదర్తిలో వాటర్‌ప్లాంట్‌ని ప్రారంభించిన మాలేపాటి



**దగదర్తి, జూన్ 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దగదర్తి వెలుపోడు సెంటర్‌లో ఆదివారం మాలేపాటి సోదరులు ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. మాలేపాటి రవీంద్ర నాయుడు, టిడిపి రాష్ట్ర ఉపాధ్య క్షులు, కావలి నియోజ కవర్గ నేత మాలేపాటి సుబ్బానా యుడులు పాల్గొని ఈ పథకానికి టెంకాయ కొట్టి వాటర్‌ప్లాంట్‌ని ప్రారంభించారు. ఈ సందర్బంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. ప్రజలకు తాగునీరు అందజేయడం ఎంతో ఆనందంగా వుందన్నారు. గతంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ప్రారంభించగా వైసిపి పాలనలో ఈ పథకాన్ని మరుగనపడేశారని దుయ్యబట్టారు. దీనిని పునరుద్దరించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ పథకం పరిసరాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి భాను,లోకేష్, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవో నెం.117ను వెంటనే రద్దు చేయాలి

## ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల

**కావలి, జూన్ 9 ప్రభాతవార్త :** జీవో నెం.117ను వెంటనే రద్దు చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల డిమాండ్ చేశారు. కావలి శ్రీ సాయి డిగ్రీ కళాశాల సెమినార్ హాలులో ఎపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యాశాఖ డైరెక్టర్ ప్రవీణ్ ప్రకాష్‌ను విధుల నుంచి వెంటనే తప్పించాలని కూడా ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దశరధ రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి హజరత్‌లు మాట్లాడారు. విద్యారంగ పరిరక్షణ కోసం ఎపిటిఎఫ్ నిరంతరం పాటుపడుతుందన్నారు. సభ్యత్వాన్ని అందరూ ఆగస్టు చివరి లోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కావలి డివిజన్‌కు సంబంధించి కావలి రూరల్, అర్బన్, జలదంకి, బోగోలు, కొండాపురం, కలిగిరి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు యం.రామారావు, రఘునాథరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు జి.కృష్ణయ్య, కె.నరసింహరావు,వివిధ మండలాల నాయకులు మధుసూదనరావు, సంజీవకుమార్ ,రమణ కుమార్, హరిబాబు,వై.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి భవన్ నుండి ఆహ్వానం ఎంతో ఆనందం

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల



**కావలి, జూన్ 9 ప్రభాతవార్త :** భారత ప్రధానమంత్రిగా మూడో సారి ప్రమాణ స్వీకారోత్సవం చేస్తున్న నరేంద్ర మోడీ కార్యక్రమానికి రాష్ట్రపతి భవన్ నుండి తనకు ఆహ్వానం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని కావలికి చెందిన బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళీకృష్ణనాయుడు తెలిపారు. 140 కోట్ల జనాభా వున్న అతి పెద్ద మన భారత్‌లో ఏ కొద్ది మందికో ఈ ప్రమాణస్వీకారోత్సవం తిలకించే అదృష్టం వస్తుందన్నారు. అందులో తాను వుండటం ఒక గొప్ప అవకాశమని అది బిజెపితోనే సాధ్యమైందని కంచర్ల ఆనందం వ్యక్తం చేశారు.

## కొమ్మలపూడిలో భాస్కర్‌రెడ్డికి ఘన స్వాగతం

**మనుబోలు, జూన్ 9, ప్రభాతవార్త :** మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో మాజీ తెలుగుదేశం పార్టీ మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు మన్నెమాల భాస్కర్‌రెడ్డికి ఆ గ్రామ టీడీపీ నాయకులు ఆదివారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు. మన్నెమాల భాస్కర్‌రెడ్డి చెన్నైలో నివాసం ఉంటున్న సంగతి తెలిసిందే. 2024 మే13వ తేదీన జరిగిన ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయబావుట ఎగురవేయడంలో కొమ్మలపూడి గ్రామంలో మన్నెమాల భాస్కర్‌రెడ్డి కీలకపాత్ర వహించిన సంగతి తెలిసిందే. తెలుగుదేశం పార్టీకి కొమ్మలపూడి గ్రామంలో 243 ఓట్లు మెజార్టీ వచ్చి సోమిరెడ్డి విజయంలో భాస్కర్‌రెడ్డి చేసిన కృషి అమోఘం. ఇందుకు సంతోషంగా గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు జాతీయ రహదారి నుండి గ్రామంలోకి ఊరేగింపుగా తీసుకువచ్చారు. గ్రామ నడిబొడ్డులో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించారు. కొత్తరోడ్డు సెంటర్, వడ్డిపాలెం, పాత,కొత్త హరిజనవాడల్లో భాస్కర్‌రెడ్డికి పూలమాలలు వేస్తూ పూలు చల్లుతూ బాణసంచా కాలుస్తూ నినాదాలు చేస్తూ పార్టీ నాయకులు విజయోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపులో కొమ్మలపూడికి చెందిన మన్నెమాల భాస్కర్‌రెడ్డి చేసిన కృషిని కొనియాడారు. సర్వేపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, తమ నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలుతో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఊపందుకుంటాయని చెప్పారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలవడం, చంద్రబాబునాయుడు 12వ తేదీ ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమంతో తమ పార్టీకి జోష్ పెరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పి.రామకృష్ణయ్య, కరియావుల మధునాయుడు, వర్ధినేని మస్తాన్‌నాయుడు, మాజీ ఎంపీటీసీ కందుల పెంచెలయ్య, మన్నెమాల ఆదినారాయణరెడ్డి, కొండ్రెడ్డి ఉమామహేశ్వర్‌రెడ్డి, కొండ్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డి పెంచెలరెడ్డి, చెన్నారెడ్డి భక్తవత్సలరెడ్డి, ఉడత హరిబాబు యాదవ్, ఉడత శ్రీనివాసులు యాదవ్, ఉడత కృష్ణయాదవ్, కందలి మధుయాదవ్, గుమ్మ శీనయ్య, పచ్చి శ్రీనివాసులు, పచ్చి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా దిగ్గజం రామోజీరావుకు ఘన నివాళి



**వెంకటాచలం జూన్ 9 ప్రభాతవార్త :** పద్మవిభూషణ్ రామోజీరావుకు ఘనంగా నివాళ్ళిరించారు.మండల పరిదిలోని చెముదుగుంటకు చెందిన టిడిపి జిల్లా ఉపాద్యాక్షులు కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్ ఆద్వర్యంలో .చెముదుగుంట యువత, రామోజీరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళిరించారు.పత్రిక రంగాములో ఒక శిఖరంని ఎంతో మందికి ఇబ్బంది వచ్చినపుప్పుడు తమ వంతు చేయూతనందించారన్నారు.రైతు కుటుంబంలో జన్మమించి అంచెలంచెలుగా ఎదిగి అనేక రకాలు వ్యాపారులు రాణించారన్నారు.తెలుగు వారి జీవితంలో అత్యంత ప్రభావితమైన ముద్ర పేదలకు చిర స్దాయిగా నిలిచారన్నారు.1997 చెముదుగుంట వద్ద ఈనాడు కార్యలయాని ఏర్పాటు చేసి గ్రామ నిరుద్యోగులకు ఉద్యోగ అవకావాలు కల్పించారన్నారు.చెముదుగుంట గ్రామానికి ల్యాండ్ మార్క్ ఈనాడు కార్యలయం నిలిచిందన్నారు.ఈకార్యక్రములో వేమారెడ్డి మదు,దోడ్ల అశోక్,కుంకాల శ్రీనివాసులు, భయ్యా కళాధర్ డి,సుబ్బరావు, గుర్ర ప్రసాద్, వినోద్,కుంకాల మల్లికార్జున్, భయ్యా మస్తానయ్య, ఎర్ర మల్ల శ్రీను, తదితరులు పాల్గోన్నారు.

## అక్షర శిఖరానికి అశ్రునివాళి



**వింజమూరు,జూన్9,ప్రభాతవార్త :** ఈనాడు సంస్థల వ్యవస్థాపకుడు, పత్రికా సామ్రాజ్యాధినేత ,అక్షర శిఖరమైన చెరుకూరి రామోజీరావ్ మృతి పట్ల ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ , ఆయన సతీమణి లక్ష్మీప్రవీణ, కుమార్తె ధాత్రి విచారం వ్యక్తం చేశారు.రామోజీరావ్ మరణవార్త తెలుసుకున్న కాకర్ల సురేష్ తన కుటుంబ సభ్యులతో కలసి హైదరాబాద్‌లోని రామోజీరావ్ ఫిల్ మ్ సిటీలో రామోజీరావ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామోజీరావ్ జర్నలిజం చేపట్టి అందులో నూతన ఒరవడులను సృష్టించి ఎన్నో అద్భుతాలను ఆవిష్కరించారన్నారు. ఎంతో మందికి ఉపాది అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన మృతి రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠకులకు బాధాకరమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి తదితరులున్నారు.

## డిప్యూటి మేయర్‌ని సన్మానించిన టిడిపినేతలు



**కోవూరు మే 9 ప్రభాతవార్త :** నెల్లూరు నగర డిప్యూటి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌ను ఆదివారం ఆయన నివాసంలో పడుగుపాడుకు చెందిన టిడిపి సీనియర్‌నాయకులు మాజీ ఎఎంసి వైఎస్ చైర్మన్ చెంబేటి పెంచలయ్య ఆద్వర్యంలో ఆయనను శాలువా పుష్పగుచ్ఛంతో అభినందించారు.ఇటీవల జరిగిన కోవూరు ఎన్నికలలో రూప్‌కుమార్‌యాదవ్ ప్రశాంతిరెడ్డి గెలుపులో తన వంతు పాత్ర పోషించిన విషయం విదితమే ఈ సందర్బంగా వారు పలు విషయాలు రూప్‌కుమార్‌యాదవ్‌తో చర్చించారు.ఈకార్యక్రమంలో టిడిపి నేతలు రవికుమార్,రమేష్‌యాదవ్,మసూద్, తదితరులున్నారు.

## జనహిత వాత్సల్య 18మంది విద్యార్థులకు నగదు పారితోషికం



**నెల్లూరు టౌన్, జూన్ 9, ప్రభాతవార్త :** నెల్లూరు నగరం వనంతోపు సెంటర్, కొండాయపాలెం వద్ద ఉన్న జనహిత వాత్సల్య ఆశ్రమం నందు విద్యనభ్యసిస్తూ మంచి మార్కులు సాధించిన 18 మంది విద్యార్థినీ, విద్యార్థులను ఆదివారం అభినందించడంతోపాటు ఒక్కొక్క విద్యార్థికి రూ.1000లు వంతున నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ హంస(హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకరరావు మాట్లాడుతూ 10 మంది విద్యార్థులకు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ అధికారి బాలకృష్ణారెడ్డి, ఇద్దరు విద్యార్థులకు సబ్ ట్రెజరీ అధికారి రమణారావు, ఒక విద్యార్థికి కమల కిరణ్ ఏవో, ఇద్దరు విద్యార్థులకు హెల్త్ సూపర్‌వైజర్ వసంత మంచి మార్కులు సాధించిన వాత్సల్య విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు వారి చేతుల మీదుగా అందజేశారు. పిల్లలందరికి స్నాక్స్ కల్పం శ్రీనివాసులు అందజేశారు. తల్లిదండ్రులు లేని బిడ్డలను ప్రోత్సహిస్తూ వారి విద్యాభివృద్ధిలో సహాయం చేస్తున్న దాతలు అందరిని ఈ సందర్భంగా అభినందించారు. గూడూరు సబ్ ట్రెజరీ అధికారి ఎస్‌కే మక్సుద్ రూ.5లతో ప్రొవిజన్స్, రూ.2లతో స్నాక్స్‌ను ఫార్మసీ ఆఫీసర్ భాను అందజేశారు. వాత్సల్య ఆశ్రమం భారతీయ విద్యా వికాస్ స్కూల్ అధ్యాపకులను ఆశ్రమ నిర్వాహకులు ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు సేవలు కొనియాడటంతో పాటు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా టీం నిర్వాహకులు పరిమళ, రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు ఖాదర్ మస్తాన్, ఆశ్రమ చార్టెడ్ అకౌంటెండ్ దుర్గా ప్రసాద్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వెంకట సాయి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు రామ్మోహన్‌రెడ్డిని కలిసిన బ్రహ్మదేవి టిడిపి నాయకులు



**ముత్తుకూరు,జూన్9,ప్రభాతవార్త :** సర్వేపల్లికి తన జీవితాన్ని అంకితం చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లిలో గెలిచిన సందర్భంగా బ్రహ్మదేవి టిడిపి నాయకులు,ముత్తుకూరు నాయకులు ఈదూరు రామ్మోహన్‌రెడ్డిని ఆదివారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా దాసరి సీనయ్య మాట్లాడుతూ మండలంలో ఈదూరు రామ్మోహన్‌రెడ్డికి మంచి గుర్తింపు ఉందని,సోమిరెడ్డి గెలుపు విషయంలో కీలక పాత్ర వహించారని,ఆయన అంటే అమితమైన అభిమానమని, అయనపై అభిమానంతో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలిముత్తు,తిరుమలశెట్టి సతీష్‌నాయుడు,భద్రి,దాసరి శివప్రసాద్,సురేష్,మధుసూధన్,నాటారి నాగేంద్ర,అంకయ్య, కృష్ణారెడ్డి, చిన్న అబ్బయ్య,మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి ప్రజల ఆశీస్సులే సోమిరెడ్డికి విజయం



**ముత్తుకూరు,జూన్9,ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతోనే సోమిరెడ్డి విజయం సాధించారని,దానికి మండల ప్రజలు ప్రతి ఒక్కరూ కృషి చేశారన్నారు.ఆదివారం బ్రహ్మదేవం పంచాయతీలోని గ్రామదేవత అయిన పెద్దగుడమ్మకి టెంకాయలు కొట్టి మొక్కుల తీర్చుకున్నారు.ఈ సందర్భంగా సతీష్‌నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ఈ రోజు ప్రజల ఆశీస్సులతో 20సంవత్సరాల నిరీక్షణకు తెరపడిందన్నారు.జనసేన,బిజెపి కూడా విజయంలో కీలక పాత్రలు పోషించాయన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం,కూటమి ఎమ్మెల్యేగా చంద్రమోహన్‌రెడ్డి గెలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించే సత్తా గల నాయకుడు ఒక్క సోమిరెడ్డి అన్నారు.సర్వేపల్లి సమన్వయకర్త,యువనాయకులు రాజగోపాల్‌రెడ్డి అందరినీ కలుపుకుని వెళ్లి సోమిరెడ్డి విజయంలో కీలకపాత్ర వహించారన్నారు.విజయంలో ప్రత్యేక పాత్ర వహించిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నన్నం దీనయ్య,ఆలిముత్తు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంబరాలు జరుపుకున్న బీజేపీ నేతలు



**కోవూరు, జూన్9ప్రభాతవార్త :** కేంద్రంలో వరుసగా మూడవ సారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడడం, ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం చేయడాన్ని ఆనందిస్తూ కోవూరు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బజార్ సెంటర్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి తమ సంతోషాన్ని పంచుకోవడమే కాకుండా ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేసి తమ ఆనందాన్ని వారితో పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ ముచ్చటగా మూడవ సారి భారతీయ జనతాపార్టీ ప్రభుత్వాన్ని గెలిపించిన యావత్ భారతానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నరేంద్రమోడీ పాలనలో భారతదేశం మరింత అభివృద్ధి పథంలో సాగుతుందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడడం పట్ల రాష్ట్ర ప్రజలు కూడా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అనంతరం ఆ ప్రాంత ప్రజలందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు చక్రవర్తి, వి. బాలకృష్ణ, డి. శ్రీనివాసులు, పి. వంశీకృష్ణ, సుధీర్, గాదిరాజు భాస్కర్, ఎన్. శ్రీహరి, సీహెచ్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## సోమిరెడ్డి విజయోత్సవంలో భాగంగా చర్చిలో ప్రార్థనలు



**ముత్తుకూరు,జూన్9,ప్రభాతవార్త :** సర్వేపల్లి శాసనసభ్యులుగా విజయం సాధించిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మంత్రి పదవి వరించాలంటూ ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గ మత్స్యకార సంఘం అధ్యక్షులు అక్కయ్యగారి ఏడుకొండలు ఆధ్వర్యంలో గాలీలయ్య ప్రార్థనా మందిరంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అక్కయ్యగారి ఏడుకొండలు మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తన జీవితాన్ని సర్వేపల్లికి అంకితం చేసి ప్రజలందరి ఆశీర్వాదంతో సోమిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని,అలాగే మంత్రి పదవి కూడా వరించాలని ఆకాంక్షించారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆదర్శపాలన అందిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావ్‌కు మర్రిపాడు మండల టిడిపి నాయకుల ఘన నివాళులు



**మర్రిపాడు,జూన్9,ప్రభాతవార్త :** ఈనాడు సంస్థల అధిపతి, పత్రికారంగ నిపుణులు చెరుకూరి రామోజీరావ్ శనివారం మృతి చెందారు. ఈసందర్భంగా మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు ఆధ్వర్యంలో రామోజీరావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు రామోజీరావ్ పత్రికా రంగానికి అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో శాఖమూరి నారాయణ, యలగాల వెంకటేశ్వర్లు, మాడుపూరు చంద్రబాబు, కోట సుబ్బయ్య, శాఖాపురం ప్రసాద్, శాఖాపురం సురేష్‌లు పాల్గొన్నారు.

## తెనాలి ఎమ్మెల్యే నాదెండ్లను అభినందించిన అళహరి



**కావలి రూరల్, జూన్ 9 ప్రభాతవార్త** తెనాలి శాసనసభ్యులు, జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఎమ్మెల్యేగా రికార్డు మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం తెనాలి లోని జనసేన పార్టీ కార్యాలయంలో కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అళహరి మాట్లాడారు. జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్ధి నాదెండ్ల మనోహర్ తెనాలిలో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక మెజార్టీతో గెలుపొంది రికార్డు సృష్టించారు. తెనాలిలో గతంలో ఆయన రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎంతో అభివృద్ధి చేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు. ప్రస్తుతం కూడా ఆయన ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎంతో రాజకీయ అనుభవం వున్న నాదెండ్ల మనోహర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా కూడా అయి రాష్ట్రానికి మేలు చేస్తారని తెలిపారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఉలవపాడు ఆర్యవైశ్యులు



**ఉలవపాడు, జూన్ 9, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలంలో కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు గెలిచిన సందర్భంగా ఆదివారం సందర్భంగా ఉలవపాడు ఆర్యవైశ్య సంఘం తరపున ఆర్యవైశ్య నాయకులు, పెద్దలు మర్యాదపూర్వకంగా ఇంటూరి నాగేశ్వరరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాపనపల్లి హరినాథ్‌బాబు, బాపనపల్లి రమేష్‌బాబు, బాపనపల్లి సత్యనారాయణ, బాపనపల్లి సుబ్రహ్మణ్యం, వక్కలగడ్డ సత్యనారాయణ, వక్కలగడ్డ అయ్యప్ప, పైడిమర్రి సత్యనారాయణ, తూనుగుంట్ల దివ్యనంద గుప్తా, కనమర్లపూడి శ్రీనివాసరావు, బాపనపల్లి శ్రీకాంత్, పొన్నూరు రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## కోటంరెడ్డి సోదరులకు సన్మానించిన ఎస్సీ ఎస్టీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు



**నెల్లూరు, జూన్ 9, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా మూడవసారి ఎన్నికైన నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మంద బాబ్జి ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసి శాలువా కప్పి ఘనంగా పుష్పగుచ్ఛంతో సత్కరించారు. రాష్ట్ర సచివాలయ సెక్షన్ ఆఫీసర్ ఎస్‌కె అమీర్ భాష, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉద్యోగులు సంఘం జిల్లా ట్రెజరర్ ఎం. కిరణ్ సింగ్, టిటిడి ఎస్సి, ఎస్టి యూనియన్ ప్రధాన కార్యదర్శి బైరుపోగు శ్యాంసుందరరావు, విద్యుత్ శాఖ నాయకులు మోసాటిహరికుమార్, వాగ్దా స్కూల్ కరస్పాండెంట్ పక్కాల శ్రీనివాసులు, ప్రముఖటాక్స్ కన్సల్టెంట్ చెరుకూరి నరసింహారావు, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

## కక్ష సాధింపులు వద్దు



**నెల్లూరు, జూన్ 9, ప్రభాతవార్త – వైద్యం** ఆదాల ప్రభాకర్ రెడ్డి ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోలేక వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ రాజకీయాలను భ్రష్టు పట్టించాడని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పలువురు కార్యకర్తలను ఉద్దేశించి తాను వైసిపి పార్టీ వీడిన నాటి నుండి నా పైనే కాక నా కుటుంబ సభ్యులైన భార్య, బిడ్డలపై కూడా అసభ్యకరమైన పోస్టులను పెడుతూ వైసిపి నేతలు ఎంతో బాధపెట్టా రన్నారు. అయినా కూడా ఏడాది కాలం తాను ఎంతో ఓర్చుకున్నానని ఆయన గుర్తు చేశాడు. చేతగాని తనం తో ఓడిపోతామని ఆలోచనతో వాళ్లు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారన్నారు. అయినా కూడా వాళ్ళలాగా మన ము దౌర్జన్యాలకి పాల్పడకూడదని సంస్కారవంతమైన రాజకీయాలు చేయాలని ఆయన అనుచరులు కార్య కర్తలకి హితబోధ చేశారు. మనము కూడా వారిలాగా దాడులకు పాల్పడితే వారికి మనకు పెద్ద తేడా ఉండద న్నారు. మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసును బనాయించారని, సయ్యద్ సమీ పై పిడి యాక్ట్‌ను బనాయించారని అలాగే మదన్ కుమార్ రెడ్డితో పాటు అనేక మంది పై అక్రమ కేసులను ఆదాల అయిన అనుచరులు బనాయించారని ఇంత దిగజారుడు రాజకీయాలు చేయడం ఆయనకే దక్కిందని కోటంరెడ్డితీవ్రస్థాయిలోధ్వజమెత్తారు. రాజకీయాలను రాజకీయంగాచూడాలని దాడులకు పాల్పడకూడదన్నారు.

## రూప్ కుమార్ కార్యాలయంలో సంబరాలు



**నెల్లూరు, జూన్ 9, ప్రభాతవార్త – వైద్యం** నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ కార్యాలయంలో నందడి వాతావరణం నెలకొంది. నెల్లూరు నగరంలోని జేమ్స్ గార్డెన్ నందు ఉన్న నగర డిప్యూటీ మేయర్ పి. రూప్ కుమార్ యాదవ్ కార్యాలయంలో ఆదివారం టిడిపి నాయకుడు దార్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం పి. రూప్ కుమార్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం రూప్ కుమార్ యాదవ్‌కి శాలువాలు కప్పి పూల బొక్కే అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కంప్యూటర్లు పంపిణీ



**మర్రిపాడు, జూన్9, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివి 550పైగా మార్కులు సాధించిన పెల్లూరుజిల్లాలోని 600మందికి పైగా విద్యార్థులకు ప్రోత్సాహకరంగా చంద్ర కంప్యూటర్ వరల్డ్ అధినేత చంద్రశేఖర్ తన సొంత నిధులతో కంప్యూటర్లు ఆదివారం అందజేశారు. ఇప్పటివరకు 300మందికి కంప్యూటర్లు అందజేశారు. మిగిలిన వారికి త్వరలో అందజేయనున్నామన్నారు. ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ సంస్థ స్థాపించి 35సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతిభను ప్రోత్సహించి విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో తమ సహకారాన్ని అందజేయాలనే ఉద్దేశంతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తున్నా మన్నారు. అధిక మార్కులు సాధించిన మండలంలోచని చుంచులూరుకు చెందిన కలిశెట్టి జ్ఞాపిక కంప్యూటర్‌ను అందుకుంది. ఈసందర్భంగా జ్ఞాపిక తండ్రి రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి పెద్ద మొత్తంలో నగదు ఖర్చుచేసి చంద్ర కంప్యూటర్ వరల్డ్ అధినేత చంద్రశేఖర్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమం ఎంతో నిరుపమానమైందన్నారు. మంచి ఉద్దేశంతో వారు అందజేసిన కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో చంద్ర కంప్యూటర్ వరల్డ్ సిబ్బంది , విద్యార్థులు , వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నలదలపూరులో టీడీపీ శ్రేణుల సంబరాలు



**వలేటివారిపాలెం జూన్ 9, ప్రభాతవార్త** మండలంలోని నలదలపూరులో ఆదివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఘనస్వాగతం లభించింది. ఇటీవల ఎన్నికల్లో అఖండ విజయం సాదించిన ఎమ్మెల్యేని ఆత్మీయంగా సత్కరించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. తొలుత నాగేశ్వరరావు ఎన్టీయార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించినందుకు కార్యకర్తలను, నాయకులకు తెదేపా శ్రేణులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, తెదేపా గ్రామపార్టీ అధ్యక్షుడు అత్తోట రమేష్, పొన్నగంటి రామయ్య, మన్నం క్రిష్ణ, మన్నం మహేశ్వరరావు, మన్నం సుబ్బారావుతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. శారు.

## చెమిడిదపాడు ఆంజనేయస్వామి ఆలయానికి శ్రీరామనామం ఇటుకలు



**గుడ్లూరు, జూన్ 9, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణంలో ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంనిర్మాణానికి శ్రీరామ నామ ఇటుకలను గుడ్లూరు వాసవి సిస్టర్స్ సమరిస్తున్నారు. ఈ మేరకు కావలి వద్ద చలంచర్ల గ్రామం నుంచి 2వేల ఇటుకలను శనివారం తెప్పించారు. స్థానిక ఆర్య వైశ్యకల్యాణ మండపంలో ఉంచి శనివారం పూజలు నిర్వహించారు. 18,500 రూ పాయలు తో వాసవి సిస్టర్స్ ముందుగా ఆలయ నిర్మాణానికి తమ వంతుగా ఈ కార్యక్రమం చేపట్టా రు. ఆదివారం ఉదయం 11 గంటలకు సామూహికంగా శ్రీరామ జయ రామ జయజయ రామ నామ స్మరణతో ఇటుకలపై శ్రీరామ నామం లిఖించి ఆలయానికి సమర్పించడానికి ఆర్య వైశ్య మహిళలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇటుకలను పసుపు నీళ్లతో శుద్ధి చేసి ఒకొక్కరు ఒక ఇటుక రాయి పై శ్రీరామ అని రాశారు. గొల్ల పద్మావతి స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్నమూరి గరటయ్య, లక్ష్మీ రాజ్యం, గొల్ల పద్మావతి, ఎయిర్‌టెల్‌చిన్న, లక్ష్మీ, చలువాది సుబ్బారావు, రంజిత, ఇన్నమూరి సుధాకర్, కొత్తూరి ఉషారాణి, సురభి, గుడ్లూరు వాసవి సిస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారితో పాటు ట్రస్ట్ తరపున ఆలూరి వెంకట హనుమంతరావు, గాయత్రి, వర్దినేని తిరుమలరావు, రాధ, మంజుల, వేదశ్రీ పాల్గొని ఇటుకలపై శ్రీరామ నామం స్మరిస్తూ శ్రీరామ అని రాశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ తరపున వాసవి సిస్టర్స్‌కు ఎ,వి, హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రవేటు పాఠశాలలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి

**వింజమూరు, జూన్9, ప్రభాతవార్త :** మండలంలోని ప్రవేటు పాఠశాలలకు ప్రభుత్వ అన్ని అనుమతులు తప్పనిసరిగ ఉండాలని ఎంఇఒ ఎం.జ్యోతి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రవేటు పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలల పునః ప్రారంభంలోపు పాఠశాలలకు సం బంధించి ప్రభుత్వం నిర్దేశించిన అన్ని అనుమతులు, సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. పరిశీలనల అనంతరం జిల్లా విద్యాశాఖాధికారికి సమగ్ర నివేదికను అందజేస్తామన్నారు. మండలంలోని ప్రవేటు పాఠశాలల తనిఖీకి ఎంఇఒ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , హైస్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు కమిటీ మెంబర్లుగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అంకినపల్లి లక్ష్మీరెడ్డి, హై స్కూల్ హెచ్‌ఎం పోలుబోయిన రమేష్ యాదవ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మౌనిక , ప్రవేటుపాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.



## ఘనంగా నవకలశ పూజా కార్యక్రమం

**కోవూరు, జూన్9ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి మందిర ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వ ర్యంలో అమ్మవారికి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాహనం, విశేష పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమాన్న సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నవకలశ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు పరాంకుశం శ్రీనివాసచార్యులు, కృష్ణమాచార్యులు, భాను స్వామి, నాగరాజు స్వామి, జయప్రకాష్ స్వామి, నందకుమార్ స్వామితో పాటు ఈ కార్యక్రమం ఉభయకర్తలు పసుపులేటి విజయ్ కుమార్, శేషకుమారి దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.



## కట్టుదిట్టంగా భద్రతా చర్యలు సిఐ వి.గిరిబాబు



ఉదయగిరి, జూన్9, ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలోని పరిసర గ్రామ ప్రాంతాల్లో ఉదయగిరి సర్కిల్ ఇన్స్పక్టర్ వి.గిరిబాబు ఆధ్వర్యంలో బలగాలతో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రభాతవార్తతో మాట్లాడిన సీఐ గిరిబాబు ఎన్నికల కౌంటింగ్ అనంతరం సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండే విధంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేకమైన, కట్టుదిట్టమైన ఏర్పాట్లు పోలీస్‌శాఖ చేసిందని ఆయన తెలిపారు. కార్డన్‌సెర్చ్ లో భాగంగా గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు సంచరించినట్లయితే పోలీస్‌శాఖకు తెలియజేయాలని ఆయా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని పలు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నామని, ధ్రువపత్రాలు సమర్పించి యజమానులకు ఆయా వాహనాలను స్వాదీనం చేస్తున్నట్లు లేని వాటిపై కేసునమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్పించే చర్యలైనా సహించమని ఆయన కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల శాంతి భద్రతలు ముఖ్యమని, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడన ఉపేక్షించేంది లేదన్నారు. ఉదయగిరి సర్కిల్ పరిధిలోగ గ్రామాల్లో సున్నితమైన ప్రాంతాలలో పోలీసు పి కెటింగ్ ఏర్పాటు చేసి గట్టి బందోబస్తు కల్పించామని ఆయన అన్నారు. పార్టీలకు సంబంధించిన నాయకులు సమయనం పాటించాలని పోలీసులకు ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

## 60 రోజులుగా వామ్ మహిళలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయం



**కావలి, జూన్ 9 ప్రభాతవార్త :** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ(వామ్) కావలి మహిళ విభాగం ఆధ్వర్యంలో ఒంగోలు బస్టాండ్ సెంటర్ పాదర్తి షాపు వద్ద 60 రోజులుగా సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతైనా ప్రశంసనీయమని జబర్దస్త్ ఫేమ్ అప్పారావు కొనియాడారు. ఆదివారం ఇక్కడి చలివేంద్రం సెంటర్‌లో ఆయన చేతుల మీదుగా మజ్జిగ, మంచినీరు, సాంబార్ అన్నం, కేసరిలను పేదలకు, బాటసారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జబర్దస్త్ ఫేమ్ అప్పారావు మాట్లాడారు. దాతల సహకారంతో మండుటెండను సైతం లెక్కచేయకుండా 60 రోజులుగా పాదచారులకు, వృద్దులకు, వికలాంగులకు, ఆటో కార్మికులకు, రిక్షా కార్మికులకు చల్లని మంచినీరు, మజ్జిగ, సాంబార్ అన్నం, లెమెన్ రైస్, విజిటబుల్ పలావు, లడ్లు, కేసరి తదితర వాటిని ఉచితంగా పంపిణీ చేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ఈ సేవ కార్యక్రమానికి సహకరించిన తన శ్రేయోభిలాషి పాదర్తి నాగరాజు, వారి సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉచిత చలివేంద్రం కార్యక్రమాన్ని తలపెట్టిన అనుమాలశెట్టి కామాక్షి, దుగ్గిశెట్టి హేమలతలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ శిబిరంలో సేవలందిస్తున్న మహిళామూర్తులందరికి వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలన్నారు. వామ్ మహిళలు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందాలన్నారు. జబర్దస్త్ ఫేమ్ అప్పారావును దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనుమాలశెట్టి కామాక్షి, దుగ్గిశెట్టి హేమలత, పానుగంటి జ్యోతి, పబ్బిశెట్టి కళ్యాణి, నేరెళ్ల సుధారాణి, మట్టా పార్వతి, పాదర్తి నాగరాజు, పాదర్తి ప్రసాదరావు, పాదర్తి ఉదయ్‌కుమార్, పాదర్తి సురేష్‌బాబు, చెన్నా కొండలరావు, ఏల్చూరి రవి, ఒరుగంటిరవి, రఘుబాబు, సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీగాయత్రి హోమం



కోవూరు, జూన్9ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి మందిర ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో లక్ష్మీగాయత్రి హోమాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. రుత్వికులు పరాంకుశం శ్రీనివాసచార్యులు, కృష్ణమాచార్యులు, భానుస్వామి, నాగరాజు స్వామి, జయప్రకాష్ స్వామి, నందకుమార్ స్వామితో పాటుఈ కార్యక్రమం ఉభయకర్తలు పసుపులేటి విజయ్‌కుమార్, శేషకుమారి దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

**ఘనంగా అన్నదానం** మహాలక్ష్మి మందిరం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమం ఉభయదాతలు ఆధ్వర్యంలో భారీస్థాయిలో అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ ఆంధ్రభవన్‌లో కేంద్ర మంత్రిని సత్కరించిన గుండ్లపల్లి



కావలి, జూన్ 9 ప్రభాతవార్త ఢిల్లీ ఆంధ్రభవన్‌లో ఆదివారం కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ (నరసాపురం ఎంపి)ని కావలికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ ఘనంగా సత్కరించారు. ఆయనతో వున్న అనుబంధంతో ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. కొద్దిసేపు ఇద్దరు ముచ్చటించుకున్నారు. బిజెపి అగ్రనేతల్ని కలిసి భరత్ ముచ్చటించారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో విశ్వసాయి విద్యార్థుల విజయం



నెల్లూరు, జూన్9 ప్రభాతవార్త-విద్య ఆదివారం విడుదలైన జెఇఇ అడ్వాన్స్‌డ్2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక మాగుంట విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి విజయ కేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతు వై.శరవణేష్ 3430, ఎం.దివ్యశ్రీ5333, ఎన్.కార్తీక్1430, బి.సిదార్ధ్‌మౌర్య4316 రా ంకులు సాధించటం జరిగిందన్నారు. అధ్యా పకుల నిరంతర కృషి, విద్యార్థులపై పర్య వేక్షణ, ఒత్తిడి లేని విద్యను అందించటం వల్లన ఇంతటి విజయాలు సాధిం చగలిగామన్నారు. ఇతటి పలితాలు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపకులు, సిబ్బందికి, విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రా ంకులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బీద దంపతుల్ని సత్కరించిన కావలి టిడిపి నేతలు



**కావలి, జూన్ 9 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఆయన సతీమణి జ్యోతి దంపతుల్ని కావలి టిడిపి నేతలు దుశ్శాలువలతో, పూలబొకెలతో ఘనంగా సత్కరించారు. ఆదివారం మాగుంట లేఅవుట్‌లో నివసిస్తున్న బీద నివాసానికి వారు తరలివెళ్లి ఆయనను సత్కరించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం, కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కావ్య భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల బీద రవిచంద్రకు ధన్యవాదాలు చెప్పారు. తెలుగుదేశం పార్టీలో మీ కృషి, పట్టుదల పార్టీ విజయానికి బాగా దోహదపడిందని వారంతా ఆయనను అభినందించారు. కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, ఆమె భర్త, టిడిపి నేత పోతుగంటి శ్రీకాంత్, కావలి బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట పాలక మండలి మాజీ చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కావలి ప్రముఖ రియల్టర్ తటవర్తి రమేష్, నెల్లూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రముఖ నేత బ్రహ్మంగుప్తా తదితరులు పాల్గొన్నారు. కావలి పట్టణంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికలలో వైశ్యులు 80 శాతం పైగా ఒకేతాటిపై నిలబడి టిడిపి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి భారీగా ఓట్లు వేసి గెలిపించామని బీద రవిచంద్ర దృష్టికి తీసుకొచ్చారు. కావలి నియోజకవర్గంలోని వైశ్యులందరూ టిడిపికి అండగా నిలబడి విజయానికి పాటుపడ్డామని తెలిపారు.

## బీద రవిచంద్ర దంపతులకు శ్రీ ప్రసన్నుడి ప్రసాదాన్ని అందించిన ఆలయ ఇవో



**బిట్రగుంట, జూన్ 9 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర దంపతులకు శ్రీ ప్రసన్నుడి ప్రసాదాన్ని బోగోలు మండలం కొండబిట్రగుంట దేవస్థానం కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ప్రధాన అర్చకులు ఈపూరు సత్యానారాయణ చార్యులు అందజేశారు. నెల్లూరులో మాగుంట లేఅవుట్‌లోని బీద నివాసంలో ఆదివారం వారికి శ్రీ స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి భారీ మెజార్టీ సాధించేందుకు కీలక పాత్ర పోషించిన బీద రవిచంద్రకు వారు అభినందనలు తెలిపారు.